కాలనీల అభివృద్ధే ధ్యేయం

• ఎంపీ అసద్దుదీన్ ఒవైసీ • సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్

సైదాబాద్, ఫిబ్రవరి 26 : ప్రజా సమస్యలను పరిష్కరించటానికి తాము అధిక ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీ, ప్రెస్ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జఫర్ హుస్సేన్, ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్, డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తాము రాజకీయాకతీతంగా పనిచేస్తామని, అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నామన్నారు. బస్తీ, కాలనీవాసులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి అవరసమైన చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణికాలనీలోని గుడిసెవాసులకు తాగునీటి పైప్‌లైన్, విద్యుత్, సీసీ రోడ్ల సమస్యలను పరిష్కరించటానికి తాను కృషి చేస్తామని తెలిపారు. యాకుత్‌పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్, డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మాట్లాడుతూ బస్తీల్లో, కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు దేవేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సుందర్ రావు, శేఖర్ రెడ్డి, విజయ్‌కుమార్, జితేందర్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నవీన్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, రాంరెడ్డి, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న బస్తీ వాసులు

ఎన్టీఆర్‌నగర్ ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరించాలి

ఆర్కేపురం, ఫిబ్రవరి 26 : పేదలకు అన్ని రకాల వసతులు కల్పించే విధంగా బస్తీలను తీర్చిదిద్దుతామని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌నగర్ ఇండ్ల స్థలాలను రెగ్యులరైజ్ చేయాలని సోమవారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. దశాబ్దాలుగా ఇండ్ల పట్టాలను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి నేటికి నెరవేర్చలేదని బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన లక్ష్మారెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ఇండ్ల పట్టాలు రెగ్యులైజేషన్ గురించి సంబంధింత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పున్న గణేశ్, శేఖర్, ఎస్.కె.మహ్మద్, కియార్ నాయక్, అల్లావుద్దీన్‌పటేల్, ఫరీద్ పాషా, షఫీ, హైమద్, సోమేశ్వర్ రావు, రమేశ్‌గౌడ్, కిరణ్ కుమార్, అక్బర్, నభి, కల్యాణ్, భాస్కర్‌నాయక్, హరినాయక్, రవినాయక్, ప్రేమ్‌నాయక్ పాల్గొన్నారు.

మలక్‌పేట ఏరియా దవాఖానలో వసతులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

మెరుగైన వైద్య సేవలు అందించాలి

సైదాబాద్, ఫిబ్రవరి 26 : రోగులకు మెరుగైన వైద్య సేవలు, సౌకర్యాలను కల్పించటానికి తగిన చర్యలు తీసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల సూచించారు. సోమవారం మలక్‌పేట ఎంఎన్ ఏరియా దవాఖానను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించటానికి వచ్చామన్నారు. వైద్యులు మెరుగైన వైద్య సేవలను రోగులకు అందించినప్పుడు వారి మన్ననలను పొందుతారని, వారికి ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా దవాఖానలోని వార్డులను, బ్లడ్ బ్యాంక్‌ను, మినీ డయాగ్నోస్టిక్ సెంటర్లను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. దవాఖానలో రోగుల సమస్యలను, వసతులను అధికారులను అడిగి తెలుసుకొని, వార్డుల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ మినాజుద్దీన్, దవాఖాన ఆర్ఎంఓ డాక్టర్ మల్లికార్జున్‌ప్ప, ఆఫీస్ సూపరింటెండెంట్ కరుణాకర్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ప్రముఖ కిన్నెర కళాకారుడు, పద్మశ్రీ కిన్నెర మొగులయ్యను సోమవారం సరూర్‌నగర్ సీఐ శ్రీనివాస్ సన్మానించారు. – ఎల్బీనగర్, ఫిబ్రవరి 26

నేటి నుంచి బొడ్రాయి ఉత్సవాలు

మాదన్నపేట, ఫిబ్రవరి 26: నాభిశిల (బొడ్రాయి)ప్రతిష్ఠాపన మహోత్సవాలు నేటి నుంచి మూడు రోజులుగా మాదన్నపేట మహంకాళి మందిరం పక్కన నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తునట్లు బొడ్రాయి ఉత్సవ కమిటీ చైర్మన్ తంగెళ్ల సుధీర్ తెలిపారు. మంగళవారం ఉదయం గంగాసూజ, ముత్రుగ్రహణం,ధ్వజారోహణం,యాగశాల ప్రవేశం,ద్వారపూజ, మహాగణపతి గౌరి పూజ, తదితర పూజలు నిర్వహిస్తునట్లు ఆయన తెలిపారు. ఉదయం 11.30 గంటలకు శ్రీ నాభిశిల విగ్రహ ఊరేగింపు నిర్వహిస్తునట్లు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. బుధవారం విగ్రహ ప్రతిష్ఠ గురువారం బోనాల సమర్పణ అనంతరం అన్నవితరణ కార్యక్రమాలు ఉంటాయని బొడ్రాయి ఉత్సవ కమిటీ తెలిపారు.

బొడ్రాయి పనులను పరిశీలిస్తున్న మాదన్నపేట బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు

బాబోయ్ కుక్కలు

- దాడిలో గాయపడుతున్న ప్రజలు, మూగ జీవాలు

కందుకూరు, ఫిబ్రవరి 26 : కందుకూరు మండలంలో కుక్కల బెడద అధిక మవుతోంది. దీంతో జనం ఆందోళన చెందుతున్నారు. మండలంలో ప్రతి గ్రామంలో మూడు నాలుగు కోళ్ల ఫారాలున్నాయి. కోళ్ల ఫారాలలో ప్రతి రోజు కోడి పిల్లలు,కోళ్లు చనిపోతుంటాయి. చనిపోయిన వాటిని సంబంధిత కంపెనీ సూపర్ వైజర్లు తనిఖీ చేసిన తర్వాతనే ఫారం బయట పడేస్తుంటారు. చనిపోయిన కోళ్లను నిర్వాహకులు లోతైన గుంత తీసి అందులో పాతి పెట్టాలని ఫారం పెట్టేసమయంలో పంచాయతీకి తీర్మానం రాసి ఇస్తారు. కాగా మండలంలోని ఆయా గ్రామాల్లో గల కోళ్ల ఫారాల యజమానులు పంచాయతీ నిబంధనలను పాటించడం లేదు. కోళ్ల ఫారాల యజమానులు చనిపోయిన కోళ్లను బయట పడేయటంతో వాటిని కుక్కలు తింటున్నాయి. దీంతొ పలు చోట్ల కుక్కలు మనుషులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. ఈ విషయం ప్రజాప్రతినిధులు అధికారులకు ఫిర్యాదు చేశారు. రాత్రి సమయాల్లో మూగజీవాలపై ప్రతి రోజు దాడులు చేస్తున్నాయి. కుక్కల సంచారాన్ని అరికట్టాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

వీధుల్లో సంచరిస్తున్న కుక్కలు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 26 : ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో మూడు ఫిర్యాదులు వచ్చాయి. మూడు ఫిర్యాదులు కూడా టౌన్‌ప్లానింగ్ విభాగానికి సంబంధించి వచ్చాయి. ఫిర్యాదులను వెటర్నరీ విభాగం అధికారి రణజిత్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రాజేందర్ స్వీకరించారు.

ప్రజావాణిలో మూడు ఫిర్యాదులు

ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

ఆందోళన చేస్తున్న సీఐటీయూ నాయకులు కిషన్, బాబు, కార్మికులు

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

బడంగ్‌పేట,ఫిబ్రవరి26: కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిషన్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సోమవారం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల వేతనాలు పాత పద్ధతిలోనే ఇవ్వాలన్నారు. కొత్తగా పనిలోకి తీసుకున్న వారికి రూ.8వేలు మాత్రమే వేతనాలు ఇస్తున్నారన్నారు. ఇద్దరు డ్రైవర్లకు మాత్రమే రూ.18వేలు ఇస్తున్నారన్నారు. 2023 జనవరిలో జిల్లెలగూడకు చెందిన 13 మంది కార్మికులను పనిలోకి తీసుకొని రూ.12వేల వేతనాలు ఇస్తున్నారన్నారు. 25 మంది కార్మికులకు 6నెలల నుంచి వేతనాలు ఇవ్వడం లేదన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ ఒకే విధంగా వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిషన్, మండల కార్యదర్శి దాసరి బాబు, యాదగిరి, భారతమ్మ, బావమ్మ, అంజనేయులు, వెంకటేశ్, భాస్కర్, నర్సింహ, మంగ, అండాలు, జ్యోతి, అనిత, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

బడంగ్‌పేట, ఫిబ్రవరి 26: జల్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుదీన్ హామేద్, అధికార ప్రతినిధి సయ్యద్ అబ్దుల్ రవూఫ్ ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ద్వారానే జల్‌పల్లి మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జల్‌పల్లిలో తాగు నీటి సమస్య జఠిలంగా ఉన్న సమయంలో ఎవరు పట్టించు కోలేదన్నారు. మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవ తీసుకొని మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా చేయించారన్నారు. ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించడంలో ఆమె ఎంతో కృషి చేశారన్నారు. ఎస్‌జీఎఫ్ నిధులు రాకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకొని అభివృద్ధికి అడ్డుకాలు వేశారని వారు ఆరోపించారు. జల్‌పల్లి అభివృద్ధి చెందలేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేఎల్ఆర్ అనడం అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని ఉంటే ఎస్‌జీఎఫ్ నిధులు విడుదల చేయించాలన్నారు. ఉన్న నిధులు వెనక్కి తీసుకుపోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మాట్లాడే హక్కులేదన్నారు. కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారానికి తెరలేపారన్నారు.

సూర్యోదయనగర్ కాలనీ నూతన కార్యవర్గం

మన్సూరాబాద్, ఫిబ్రవరి 26: మన్సూరాబాద్ డివిజన్ పరిధి సూర్యోదయనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమంవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా కొంగరి నర్సింహారావు, మధుసూదన్‌రెడ్డి, గోపి, ప్రేమ్‌చంద్రారెడ్డి, ప్రధానకార్యదర్శిగా కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా రామధర్మారెడ్డి, క్రిష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా సత్యనారాయణ, రవికుమార్, ధనలక్ష్మి నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజాప్రతనిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని సత్వరమే పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

విజయ సంకల్పయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి

విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలి

సైదాబాద్, ఫిబ్రవరి 26 : పాత బస్తీలో నిర్వహించే విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి కోరారు. సోమవారం సైదాబాద్ రెడ్డిబస్తీలోని తన నివాసంలో విజయ సంకల్పయాత్ర పోస్టర్‌ను బీజేపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగ్యనగర్ జిల్లా క్లస్టర్ పరిధిలోని మలక్‌పేట, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పురా, చార్మినార్ నియోజకవర్గాల పరిధిలో బుధవారం నుంచి జరిగే విజయ సంకల్పయాత్రను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఆయా నియోజకవర్గాల పరిధిలో జరిగే బహిరంగ సభలను ఏర్పాట్లు చేశామని, పదివేల మందితో భారీ సంఖ్యలో డివిజన్ల ముఖ్య కూడళ్లలో సభలను ఏర్పాటు చేశామని తెలిపారు. బహిరంగ సభలకు రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితోపాటు అనేక మంది ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ స్థానాన్ని కైవసం చేసుకొని భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేయటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జీ వీరేంద్రబాబా యాదవ్, సహదేవ్ యాదవ్, మహేశ్, కడారి రాంకుమార్, జంగం మధుకర్ రెడ్డి, ఉగాది మహేశ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

29న అమ్మవారి ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠ

అంబర్‌పేట, ఫిబ్రవరి 26 : అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఈ నెల 29న ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ ఉంటుందని సమితి ప్రతినిధులు తెలిపారు.

ప్రకృతి సేద్యంపై అవగాహన పెంచుకోవాలి

హయత్‌నగర్, ఫిబ్రవరి 26 : ప్రకృతి సేద్యంపై రైతులు తప్పకుండా అవగాహన పెంచుకోవాలని ప్రిన్సిపల్ సైంటిస్టు డాక్టర్ శ్రీనివాస్ సూచించారు. సోమవారం హయత్‌నగర్‌లోని కృషి విజ్ఞాన కేంద్రం, రంగారెడ్డి జిల్లా ఐసీఏఆర్ సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైల్యాండ్ అగ్రికల్చర్ ఆధ్వర్యంలో కేవీకేల ద్వారా ప్రకృతి సేద్యం పథకం కింద ప్రకృతి సేద్యంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం ద్వారా సుస్థిరత దిశగా సహకార విధానం కోసం రైతులు, శాస్త్రవేత్తలు, సంస్థలు పునరాలోచించాల్సిన అవసరముందన్నారు. సమీకృత వ్యవసాయ విధానం, అంతర పంటలు, మిశ్రమ పంటలతో నేల, నీరు, పోషకాలు వంటి సహజ వనరులను పరిరక్షించడం, అధిక నికర రాబడి కోసం నేలలో మల్చ్‌లను ఉపయోగించడం, పంటల వైవిధ్యంపై రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు. జీవామృతం, బీజామృతం, దశపర్ణి కషాయ, నీమస్త్రం, బ్రహ్మాస్త్ర, అగ్నిస్త్ర వాల్ పోస్టర్లతో రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి సేద్యం ఉత్పత్తుల తయారీని రైతులకు ప్రదర్శించామని, ప్రకృతి సేద్యంలో వ్యవసాయ పనిముట్ల పరిధి, అవకాశాలను వివరించామని వెల్లడించారు. బహుళ లేయర్ కోపింగ్, ప్రకృతి సేద్యం బ్లాక్ కేవీకేలో అంతర పంటలు, వేదికపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన 65 మంది రైతులకు అవగాహన కల్పించామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ శ్రీకృష్ణ, సీనియర్ సైంటిస్టులు కె.బి.శ్రీధర్, డాక్టర్ మంజునాథ్, డాక్టర్ కేజీకే రెడ్డి, డాక్టర్ సుధీర్, డాక్టర్ విజయకుమార్, టెక్నికల్ ఆఫీసర్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్ సైంటిస్టు డాక్టర్ శ్రీనివాస్

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మలక్‌పేట, ఫిబ్రవరి 26: మూసారాంబాగ్ డివిజన్‌లో ఎక్కువ కాలం మన్నిక వచ్చే సీసీ రోడ్ల నిర్మాణానికే అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మూసారాంబాగ్ మనోరమ ఐటీఐ వీధిలో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్ల నిర్మాణంలో నాణ్యతకు అధిక ప్రాధాన్యతను ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. గతంలో కేవలం లోతట్టు ప్రాంతాల్లోనే సీసీ రోడ్లు నిర్మించేవారని, కానీ తాను అన్ని కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికే పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. నీరు నిలువకుండా రోడ్ల నిర్మాణంలో గుంతలు లేకుండా నిర్మించేలా కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్తిరెడ్డి, బొక్క మధుసూదన్‌రెడ్డి, అశోక్, నందు, దినేశ్ నరేందర్, సంతోష్ సందీప్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవం

పూజల్లో పాల్గొన్న సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

సైదాబాద్, ఫిబ్రవరి 26 : సైదాబాద్ డివిజన్ మాతృశ్రీ కాలనీలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం, అర్చనలు వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వార్షికోత్సవంలో సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, రవీందర్ రెడ్డి, ప్రముఖ సంఘ సేవకుడు బద్ధం సమరసింహారెడ్డి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించటంతో వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కలను చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాసరి శ్యామ్‌కుమార్, కమిటీ సభ్యులు ఆనంద్‌కుమార్, బాబురావు, దాసరి యశ్వంత్, ప్రవీణ్, మల్లేశం, శంకర్, యాదగిరి, అమరేందర్ రెడ్డి, మధుకర్, అమరేందర్‌కుమార్, వీరభద్రం, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ హార్టికల్చర్ బోర్డు డైరెక్టర్, ఎల్బీనగర్ నియోజకవర్గం బీజేపీ సీనియర్ నాయకుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి నివాసానికి విచ్చేసిన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని సన్మానించారు. – ఎల్బీనగర్, ఫిబ్రవరి 26

వ్యక్తి ఆత్మహత్య

మన్సూరాబాద్, ఫిబ్రవరి 26: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్, తట్టిఅన్నారం, వైఎస్ఆర్ కాలనీకి చెందిన అబ్దుల్‌రహీమ్ (35) డీసీఎం డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అబ్దుల్‌రహీమ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఇరవై రోజుల క్రితం రహీమ్ భార్య భర్తతో గొడవ పడి పిల్లలను భర్త వద్దే వదిలేసి పుట్టింటికి వెళ్లింది. అప్పటి నుంచి రహీమ్ తల్లి రంజాన్‌బీ కుమారుడి వద్ద ఉంటూ పిల్లలను చూసుకుంటుంది. ఉద్యోగ నిమిత్తం రంజాన్‌బీ సోమవారం ఉదయం బయటకు వెళ్లింది. తిరిగి మధ్యాహ్నం ఇంటికి వచ్చే తలుపుకొట్టగా ఎంతకీ డోర్ ఓపెన్ చేయలేదు. స్థానికుల సహకారంతో డోర్‌ను ఓపెన్ చేసి చూడగా అబ్దుల్ రహీం ఉరివేసుకుని కనిపించాడు. కిందకు దించి చూడగా అప్పటికే మృతి చెందాడు. తల్లి రంజాన్‌బీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు.

పార్కు అభివృద్ధికి కృషి

కవాడిగూడ, ఫిబ్రవరి 26: ఇందిరా పార్కును అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సోమవారం ఇందిరాపార్కును డైరెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ రాజ్‌కుమార్, పార్కు మేనేజర్ భాస్కర్, సూపర్‌వైజర్ మౌనికతో కలిసి సందర్శించారు.

IN THE COURT OF HONOURABLE III ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT AT LB NAGAR
O.S.NO. 105 OF 2024
Between:
Challagonda Muralidhar Rao & another ... PLAINTIFFS
AND
The Thasildhar, Saroornagar Mandal & another ... DEFENDANTS
To
All Concern
Defendant No.2
NOTICE
Take notice that the above named Plaintiffs filed the above Suit for Declaration to declare them as legal heirs of deceased CHALLAGONDA SHARADHA against you and another before the above Honourable Court and the above case is posted to 13/03/2024. That if any person/s have any objections or claims make it convenient to appear before the above Honourable Court on 13/03/2024 at 10.30 AM either in person or through Advocate, otherwise, the matter will be decided in your absence.
// By Order of the Court //
P. SAI PRASAD RAO
ADVOCATE
Flat No. 301, Plot No.45 & 46, BSR Residency, Agricultural Colony, Hasthinapuram, Hyderabad.
Cell No.9848633990
COUNSEL FOR THE PLAINTIFFS